# దేవరకొండలో ‘వారాహి ఎలక్ట్రానిక్స్ అండ్ సేల్స్ సర్వీస్’ ప్రారంభం!





దేవరకొండ నీలగిరి వార్త

“స్వచ్ఛమైన నీరే ఆరోగ్యకరమైన జీవితానికి ఆధారం” అనే నినాదంతో దేవరకొండ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల కోసం అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఆల్కలైన్ వాటర్ ఫిల్టర్లను అందుబాటులోకి తెచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని మహబూబ్నగర్ రోడ్, ఎస్.పి.ఆర్ హై స్కూల్ కిద నూతనంగా ఏర్పాటు చేసిన ‘వారాహి ఎలక్ట్రానిక్స్ అండ్ సేల్స్ సర్వీస్’ షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఆల్కలైన్ వాటర్ వల్ల కలిగే ముఖ్య ఉపయోగాలు: ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఆల్కలైన్ వాటర్ తాగడం వల్ల శరీరానికి 25 రకాల ముఖ్యమైన ప్రయోజనాలు చేకూరుతాయని వివరించారు. వాటిలో కొన్ని: అతి స్వచ్ఛమైన త్రాగునీరు: శరీరానికి అవసరమైన అత్యంత స్వచ్ఛమైన నీటిని అందిస్తుంది. వృద్ధాప్య నివారణ: చర్మ సౌందర్యాన్ని కాపాడి, వృద్ధాప్య ఛాయలను (యాంటీ ఏజింగ్) దూరం చేస్తుంది. ఆరోగ్యకరమైన పోషకాలు: నీటిలోని సహజసిద్ధమైన పోషకాలు శరీరానికి అందుతాయి. ధిక శక్తి : శరీరంలోని అంతర్గత అవయవాల పనితీరును మెరుగుపరిచి, అధిక శక్తిని, రోగనిరోధక శక్తిని అందిస్తుంది. తమ షోరూమ్‌లో అన్ని రకాల ప్రముఖ బ్రాండెడ్ వాటర్ ఫిల్టర్లు మరియు వాటి సర్వీసింగ్ అందుబాటులో ఉన్నాయని, స్వచ్ఛమైన నీరు మరియు సంపూర్ణ ఆరోగ్యం కోసం వినియోగదారులు ‘వారాహి ఎలక్ట్రానిక్స్’ను సంప్రదించాలని వారు కోరారు.?ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుద్దేటి సత్యం, ఎస్.కె. నవీద్, అజయ్ చంద్ర, నేలాంటి కిరణ్ కుమార్, గందే మధు, నీల రవికుమార్, ఊరుకొండ రాంబాబు, అర్థం మల్లేష్, అంకురి శ్రీను, భూతం యాదగిరి, మైనంపల్లి ప్రవీణ్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మురికి కాలువలలో ప్లాస్టిక్ కవర్ల తొలగింపుకు ప్రత్యేక చర్యలు

## మునిసిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

దేవరకొండ నీలగిరి వార్త

పట్టణంలోని మురికి కాలువలలో పేరుకుపోతున్న ప్లాస్టిక్ కవర్లను తొలగించి, మురుగునీరు సజావుగా ప్రవహించేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు దేవరకొండ మునిసిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు తెలిపారు.?ఆదివారం కొత్త బస్టాండ్ పరిసరాల్లోని మురికి కాలువలలో పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్ల తొలగింపు పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, కాలువలలో పూడిక, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు కోసం మునిసిపల్ శాఖ తరఫున ప్రత్యేకంగా కాంట్రాక్ట్ ఇచ్చి పనులను వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు.?”పట్టణ ప్రజలెవరూ రోడ్లపై, కాలువలలో ప్లాస్టిక్ కవర్లు, చెత్తాచెదారం వేయవద్దు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పరిసరాల పరిశుభ్రత ద్వారానే సీజనల్ వ్యాధులను నివారించగలం.”?ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, గుతే జవాన్ శరత్, కాంట్రాక్టర్ జగన్, మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యక్తిగత వేధింపులపై ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించిన గన్యానాయక్ తండ సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

స్థానిక నాయకులు చేస్తున్న వ్యక్తిగత, రాజకీయ వేధింపులపై గన్యానాయక్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్ ఆదివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన గళం విప్పారు. కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే తనపై, తన కుటుంబ సభ్యులపై కావాలనే అక్రమ కేసులు బనాయిస్తూ, వ్యక్తిగతంగా తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులు, వేధింపుల వ్యవహారంపై సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్ ఆదివారం ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ కుటుంబానికి జరుగుతున్న అన్యాయాన్ని, తాము ఎదుర్కొంటున్న వ్యక్తిగత వేధింపులను కమిషన్ దృష్టికి తీసుకెళ్తూ పూర్తి వివరాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా, అక్రమ కేసులతో వేధింపులకు పాల్పడుతున్న వారిపై తక్షణమే విచారణ జరిపి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని కమిషన్ ని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషన్ సభ్యులు, పూర్తి స్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# తెలంగాణ మహిళలకు అన్నగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి

మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

దేవరకొండలో ఘనంగా ‘ఇందిరమ్మ మహిళా శక్తి’ చీరల పంపిణీ

మహిళల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ మహిళలకు పుట్టింటి సారెను అందించి, రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఒక నమ్మకమైన అన్నగా నిలిచారని దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన “ఇందిరమ్మ మహిళా శక్తి” చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ లబ్ధిదారులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. కేవలం చీరల పంపిణీకే పరిమితం కాకుండా, మహిళా సంఘాల ఆర్థిక బలోపేతం కోసం సోలార్ ప్యానెల్స్ నిర్వహణ బాధ్యతలను, పెట్రోల్ బంకుల యాజమాన్య హక్కులను కూడా మహిళలకే అందిస్తూ వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. మహిళల కోసమే ‘అన్న క్యాంటీన్’ -- దరఖాస్తుల ఆహ్వానం. ఇప్పటికే దేవరకొండ పట్టణ పరిధిలోని మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను అందించి అండగా నిలిచామని చైర్‌పర్సన్ గుర్తుచేశారు. దీనికి తోడుగా మున్సిపాలిటీ పరిధిలో త్వరలోనే ఏర్పాటు చేయబోయే “అన్న క్యాంటీన్” నిర్వహణ బాధ్యతలను సైతం మహిళా సంఘాలకే అందజేయనున్నట్లు ఆమె ప్రకటించారు.



ఈ క్యాంటీన్ల నిర్వహణకు ఆసక్తి గల మహిళా సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.?ఈ విజయవంతమైన కార్యక్రమంలో మంజుల, జాగృతి, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు, పట్టణ మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి







దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాస్‌రావు

దేవరకొండ నీలగిరి వార్త

రోడ్డు ప్రమాదాల నివారణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు’లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను విధిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, ఎదుటివారి కుటుంబాల్లో కూడా చీకట్లు నింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు.

## యువతకు హెచ్చరిక:వ్యసనాలకు దూరం:

ప్రస్తుత రోజుల్లో యువత మద్యం, మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని డీఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు.

అనర్థాలపై అవగాహన: మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక అనర్థాలను యువతకు వివరించి, వాటికి దూరంగా ఉండాలని హితవు పలికారు.

”ట్రాఫిక్ నిబంధనలు పాటించడం కేవలం పోలీసుల కోసం కాదు.. మన కుటుంబాల రక్షణ కోసమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో సీఐ వెంకట్ రెడ్డి, ఎస్సైలు లక్ష్మీనారాయణ రెడ్డి, రాజు, నీలా రవికుమార్, కౌన్సిలర్ అజయ్ చంద్ర, కో-ఆప్షన్ సభ్యులు నేతాల భాగ్యలక్ష్మి, శ్రీనివాస్ యాదవ్, డాన్స్ మాస్టర్ కొండల్. ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ పడాల సైదులు, పోలీస్ సిబ్బంది స్థానికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 41 ఏళ్ల సుదీర్ఘ సేవలు రిటైర్డ్ ఉద్యోగి వెంకటరత్నం దంపతులకు ఘన సన్మానం.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 31

మునగాల: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో వివిధ హోదాలలో సుదీర్ఘంగా 41 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన కలకొండ వెంకటరత్నం, నాగలక్ష్మి దంపతులను కోదాడలో ఘనంగా సన్మానించారు.?ఈ కార్యక్రమానికి ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ మహేష్, బ్రాంచ్ మేనేజర్ పల్లవి, చీఫ్ మేనేజర్ సందీప్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వెంకటరత్నం దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. బ్యాంకింగ్ రంగంలో నాలుగు దశాబ్దాలకు పైగా ఆయన అందించిన నిరంతర సేవలను, నిబద్ధతను ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. వారి శేష జీవితం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పవన్ శర్మ, చిట్టిబాబు, ఉమా మహేష్, నందన్ రెడ్డి, స్రవంతి, సౌజన్య, సాయి, శ్రీ నీలం శ్రీనివాస, షేక్ బషీర్, రాకేష్, నరేష్, లక్ష్మణ్, రమణ, వెంకట్, రిటైర్డ్ ఎస్సై పులి వెంకటేశ్వర్లు, బ్యాంకు సిబ్బంది, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా విద్యుత్ కార్మికుల 'మేడే' వేడుకలు

## నేరేడుగొమ్ము, చందంపేట సెక్షన్లలో కార్మిక జెండాల ఆవిష్కరణ

## ముఖ్య అతిథులుగా హాజరైన యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు

**దేవరకొండ నీలగిరి వార్త**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకుని దేవరకొండ డివిజన్ పరిధిలోని నేరేడుగొమ్ము మరియు చందంపేట సెక్షన్లలో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. నేరేడుగొమ్ము లైన్‌మెన్ పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి, చందంపేట ఏఎల్ఎమ్ నారాయణదాసు రవి మరియు ఆయా సెక్షన్ల సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు జిల్లా రీజినల్ సెక్రెటరీ ఎండీ. నిరంజన్ అలీ , దేవరకొండ డివిజన్ ప్రెసిడెంట్ బంగారు రవికుమార్ , మరియు స్టేట్ అడిషనల్ సెక్రెటరీ జేఏవో నారయ్య సార్ ముఖ్య అతిథులుగా హాజరై కార్మిక జెండాలను ఆవిష్కరించారు.
మండలాల వారీగా జెండా ఆవిష్కరణలు చందంపేట మండలంలో బంగారు రవికుమార్ , నేరేడు గోమ్ము మండలంలో నారాయణదాసు రవి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ 327 యూనియన్ నాయకులు, విద్యుత్ కార్మికులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మేడే జెండా కార్యక్రమాన్ని ఘన విజయం చేశారు. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన నాయకులకు, కార్మికులకు దేవరకొండ 327 యూనియన్ తరపున నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.



# తెలంగాణ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు

## జర్నలిస్టులకు అండగా టీజేఎఫ్

## టీయూడబ్ల్యూజే 143 దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్

**దేవరకొండనీలగిరి వార్త**

తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఏర్పాటై 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండ తెలంగాణ జర్నలిస్టుల ఫోరం దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని ఆంజనేయులుయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో కొవ్వొత్తులు వెలిగించి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన జర్నలిస్టులకు అమరవీరులకు నివాళులు అర్పించినట్లు తెలిపారు. . ఈ సందర్భంగా అధ్యక్షుడు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు లో జర్నలిస్టులు ముందుండి తెలంగాణ ఏర్పాటు కోసం ఉద్యమించారని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కార దిశకు టీజేఎఫ్ 143 అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కార దిశగా అనునిత్యం పనిచేస్తుందని తెలిపారు. ఆ స్వరాష్ట్ర ఆకాంక్షను కలం యోధుల పోరాటాన్ని పల్లె పల్లె నుండి పట్టణాల వరకు పత్రికల ద్వారా ఎలుగెత్తి చాటింది జర్నలిస్టులను తెలిపారు. ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ గడచిన 25 సంవత్సరాల లో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఉద్యమ చరిత్రను సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాబోవు రోజుల్లో సైతం టీయూడబ్ల్యూజే 143 ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వంపై పోరాటం నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సముద్రాల వేణు, ఉపాధ్యక్షులు బిజిలి లింగం, హథిరాం, చందంపేట మండల అధ్యక్షులు సుభాష్, వెంకటేశ్వర్లు, బత్తులసురేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేరెడుమెట్ లో రోడ్డు మరమ్మతు పనులు పూర్తి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో కదలిన యంత్రాంగం..

## బీఆర్ఎస్ శ్రేణుల చొరవ!

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

స్థానిక హనుమాన్ కమాన్ వెనుక భాగం వీధిలో గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. నాలుగు నెలల క్రితం ఇక్కడ భూగర్భ డ్రైనేజీ పనుల నిమిత్తం రోడ్డును తవ్వి, పైపులు వేసిన కాంట్రాక్టర్లు.. ఆ తర్వాత రోడ్డును అలాగే వదిలేశారు. దీంతో గుంతలమయంగా మారిన రహదారిపై ప్రయాణించలేక స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.?ఈ సమస్యపై స్థానిక ప్రజలు మల్కాజ్‌గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించారు. అధ్వానంగా మారిన రోడ్డును యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుకు అత్యవసర మరమ్మతు పనులు చేపట్టి, రాకపోకలకు వీలుగా సిద్ధం చేశారు.
?ఈ పనులను బీఆర్ఎస్ నాయకులు తుపాకుల జనార్ధన్, కావలి రమేష్, టి.కృష్ణ గౌడ్, కోటేశ్వర్, శేఖర్ గౌడ్, బాలకృష్ణ, నవనీత, రాజ్ కుమార్, నాగమణి తదితరులు దగ్గరుండి పర్యవేక్షించారు. రోడ్డు మరమ్మతులు పూర్తి కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యను త్వరితగతిన పరిష్కరించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




# లో-వోల్టేజీ సమస్యతో విలవిలలాడుతున్న వెంకట్రావుపేట్ కాలనీవాసులు

## కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ADE కి వినతి

**మెట్‌పల్లి మే 31నీలగిరి వార్త**


మెట్‌పల్లి పట్టణ పరిధిలోని వెంకట్రావుపేట్ కాలనీ (11వ వార్డు) ప్రజలు తీవ్రమైన లో-వోల్టేజీ విద్యుత్ సమస్యతో నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై కాలనీకి చెందిన పలువురు నివాసితులు, గ్రామస్థులు కలిసి శనివారం మెట్‌పల్లి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏ.డి. ఈ) కి ఒక లిఖితపూర్వక వినతిపత్రాన్ని సమర్పించారు. నిలిచిపోతున్న బోర్ బావులు వెంకట్రావుపేట్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల నుండి పోచమ్మ గుడి, చిలకల చిన్నమ్మ దేవాలయం వరకు ఉన్న విద్యుత్ స్తంభాల నుండి వస్తున్న కరెంటు తీవ్రమైన లో-వోల్టేజీ తో ఉంటోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఇళ్లలోని ఫ్యాన్లు, ఫ్రిడ్జ్‌లు, టీవీలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పనిచేయకపోగా, అవి కాలిపోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ లో-వోల్టేజీ ప్రభావం వల్ల అటు తాగునీటి మోటార్లు, ఇటు వ్యవసాయ/వ్యక్తిగత బోర్ బావులు కూడా సరిగ్గా నడవక నీటి ఎద్దడి తలెత్తుతోందని, తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. 11వ. వార్డు పరిధిలోని వెంకట్రావుపేట్ కాలనీ నివాసితుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని, ఈ లో-వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారంగా వెంటనే ఒక నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. వినతి పత్రాన్ని ఉన్నతాధికారులైన మెట్‌పల్లి ఆర్.డి.ఓ. కి, అలాగే జగిత్యాల జిల్లా కలెక్టర్ కి కూడా సమాచారం నిమిత్తం పంపినట్లు కాలనీవాసులు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో 11 వార్డ్ కౌన్సిలర్ రెబ్బస్ మహేష్, భూరం రాజేష్, బి. బాబురావు, బి. బాబయ్య, బి. శంకర్, బి. నర్సయ్య, అమీన్, రమేష్ తదితర కాలనీ నివాసితులు ఉన్నారు.



# పుట్టు చీర కార్యక్రమానికి హాజరై చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి

**నీలగిరి వార్త.మే 31.వనపర్తి జిల్లా ప్రతినిధి.**

మహబూబ్‌నగర్ పట్టణంలోని బృందావన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సుధీర్ కుమార్ రెడ్డి- మౌనిక ల అహన్వం మేరకు, వారి కుమార్తె నిహస్వి -మోక్ష ల చిన్నారుల పుట్టు చీర కార్యక్రమం, ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి గారు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆయురారోగ్యాలతో, విద్యా విజ్ఞానాలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, కుటుంబానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, నాయకులు, కార్యకర్తలు, ఆహ్వానితులు తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న డాక్టర్ రఘు దంపతులు

**మెట్ పల్లి మే 31నీలగిరి వార్త**

నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థా పకులు డాక్టర్ రఘు - డాక్టర్ హేమారెడ్డి కుటుంబ సమేతంగా ఆదివారం విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి వద్ద జరిగిన ప్రత్యేక పూజల్లో కుటుంబ సమేతంగా ఆయన పాల్గొన్నారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అన్నదానం

**నీలగిరి వార్త మే 31హైదరాబాద్ ప్రతినిధి**

హైదరాబాద్‌లోని లక్డీకాపూల్ ప్రాంతం లోని నీలోఫర్, ఎంఎన్‌జే ఆస్పత్రుల వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రులకు చికిత్స కోసం వచ్చిన రోగులు, వారి బంధువులు, నిరుపేదలు,అవసరమైన వారికి రుచికరమైన భోజనం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొని వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఆసుపత్రుల వద్ద నిరీక్షణలో ఉండే పేద రోగులు, వారి కుటు ంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయుక్తంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ సేవ యజ్ఞంలోపాలుపంచుకు నేవారు తమను సంపాదించవచ్చని రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ నిర్వహకులు పెద్దిశంకర్ తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీని నిలబెడుతుంది : ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర జ్ఞానేశ్వర్

**నీలగిరి వార్త మే 31 శేరి లింగంపల్లి ప్రతినిధి(అశోక్)**

తెలంగాణ ఐక్య ముదిరాజ్ శేర్లింగం పల్లి నియోజకవర్గం ఖానా మెట్ శాఖ పదవి వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ముదిరాజులకు బిసి-డి నుండి బిసి ఏలో చేర్చే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ బిసి సమాజంలో మొదటి వరుసలో ఉన్న ముదిరాజులు రాజకీయంగా ఇంకా వెనుకబడి ఉన్నారని ముదిరాజులకు మంచి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ముదిరాజులకు ఎలాంటి మేలు చేయలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ కుటుంబ సర్వే నిర్వహించి తెలంగాణలో ఉన్న వివిధ సామాజిక వర్గాల స్థితిగతులపై సమగ్ర నివేదిక ఇచ్చిందని ఆయన తెలిపారు. ఆ నివేదిక ప్రకారం సామాజిక వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య ముదిరాజ్ మాట్లాడుతూ జనాభా లెక్కల ప్రాతిపదికన తెలంగాణ ప్రభుత్వం ముదిరాజు లెక్కన చూపించడం చాలా సంతోషకరమైన విషయమని అదే విధంగా ముదిరాజ్ వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తులకు ప్రభుత్వం వెనువెంటనే పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ




సమావేశంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, శేర్లింగంపల్లి కాంగ్రెస్ నేర్కవర్గం ఇన్చార్జి జగదీష్ గౌడ్, ఖానా మెట్ శాఖ అధ్యక్షులు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు సతీష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు వివిధ ముదిరాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఘనంగా నిర్వహించిన ఈ పి ఎల్ సీజన్--3 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ..





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మియాపూర్‌లోని నీలిమా గ్రీన్స్‌లో నిర్వహించిన ఈ పి ఎల్ సీజన్--3 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెట్టి కుసుమకుమార్ , ఏ ఐ సి సి కార్యదర్శి, కె జి ఎఫ్ వ్యవస్థాపకులు ,అధ్యక్షులు, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ , టి పి సి సి ప్రధాన కార్యదర్శి, చందన్‌ఇండియన్ క్రికెట్ ప్లేయర్ హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లు, రన్నరప్ జట్లు మరియు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు ట్రోఫీలు, మెడల్స్ , ప్రశంసా పురస్కారాలను అందజేశారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్, ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డులను విశేష ప్రతిభ, క్రమశిక్షణ , క్రీడాస్ఫూర్తి ప్రదర్శించిన క్రీడాకారులకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం మరియు పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువ క్రికెటర్లకు ఉత్తమ వేదికను కల్పిస్తూ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన యలమంచి ఉదయ్ కిరణ్ , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మనస్ ముత్తవరపు , సి వో ఈ సి క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు, అలాగే కోచ్‌లు దివాకర్ , విష్ణు లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్ , కావూరి ప్రసాద్ , కట్ల శేఖర్ రెడ్డి , రవీందర్ రెడ్డి , నడిమింటి కృష్ణ , అశోక్ , శ్రీ మూర్తి , రావిపాటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, బాబ్జీ , సత్యనారాయణ , సాంబయ్య , సాయి కృష్ణ , రవి కుమార్, బాల సరస్వతి , నర్సింలు , విజయలక్ష్మి, నరేందర్ , చంద్రమౌళి , రావిపాటి కోటేశ్వరరావు, రఘునాథ్ , గోపీనాథ్ , సుబ్బారాయుడు , రమణ , శరత్ , సంజయ్ , వినోద్ , కృష్ణ , వాసు , భార్గవ్ , ఉదయ్, తేజ, రామ్, నాని , సుబ్బారావు , రామ్మోహన్, వైభవ్, నవీన్ , నిశాంత్, దివాకర్ , గిరి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు, తల్లిదండ్రులు, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, క్రీడాభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందరి సహకారం, భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చింది. చివరగా విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేయడంతో పాటు ఘనమైన సంబరాల మధ్య కార్యక్రమం ముగిసింది.

# మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతుల మీదుగా నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ మిరియాల ప్రీతమ్ మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, సామాజిక సంక్షేమం వంటి అనేక రంగాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. నిరుపేదల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ, సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళల సాధికారతకు తోడ్పడే ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల రాఘవరావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , నర్నే శ్రీనివాస్ , సుబ్బారావు , త్రినాథ్ , కృష్ణ , పరదేశి నాయుడు , ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు అందించిన సహాయానికి మిరియాల ప్రీతమ్ కి, ట్రస్ట్ ప్రతినిధులకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.





# కాంగ్రెస్ ముదిరాజులకు ఇచ్చిన హామీని నిలబెడుతుంది..

## ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర జ్ఞానేశ్వర్ ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**




కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీని నిలబెడుతుందని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ ఐక్య ముదిరాజ్ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఖానా మెట్ శాఖ పదవి వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ముదిరాజులకు బిసి - డి నుండి బిసి ఏలో చేర్చే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ బిసి సమాజంలో మొదటి వరుసలో ఉన్న ముదిరాజులు రాజకీయంగా ఇంకా వెనుకబడి ఉన్నారని ముదిరాజులకు మంచి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ముదిరాజులకు ఎలాంటి మేలు చేయలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ కుటుంబ సర్వే నిర్వహించి తెలంగాణలో ఉన్న వివిధ సామాజిక వర్గాల స్థితిగతులపై సమగ్ర నివేదిక ఇచ్చిందని ఆయన తెలిపారు. ఆ నివేదిక ప్రకారం సామాజిక వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య ముదిరాజ్ మాట్లాడుతూ జనాభా లెక్కల ప్రాతిపదికన తెలంగాణ ప్రభుత్వం ముదిరాజు లెక్కన చూపించడం చాలా సంతోషకరమైన విషయమని అదే విధంగా ముదిరాజ్ వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తులకు ప్రభుత్వం వెనువెంటనే పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, శేర్లింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి జగదీష్ గౌడ్,ఖానా మెట్ శాఖ అధ్యక్షులు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు సతీష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు వివిధ ముదిరాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్టాలిన్ నగర్ లో నాలా పనులు త్వరగా పూర్తి చేయాలి అదనంగా 160 మీటర్ల నాలా పనులు చేపట్టాలి..

## యంసిపిఐ(యు) నాయకుల డిమాండ్..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

పిమియాపూర్ సర్కిల్ 48 పరిధిలోని స్టాలిన్ నగర్ లో నిర్మిస్తున్న నాలా పనులు త్వరగా పూర్తిచేయాలని, ఇప్పుడు నిర్మిస్తున్న దానికంటే ఆధారంగా 160 మీటర్ల నాలా పనులు చేయాలని యంసిపిఐ(యు) నాయకులు సిఎంసి మియాపూర్ సర్కిల్ 48 అధికారులకు డిమాండ్ చేశారు. స్టాలిన్ నగర్ లో జరుగుతున్న నాల నిర్మాణ పనులను యంసిపిఐ(యు) సందర్శించారు. స్టాలిన్ నగర్ కు ఆనుకొని ఉన్న దొంగల గుట్ట ఎగువ ప్రాంతం నుండి వర్షం నుంచి వచ్చే వరద నీటితో స్టాలిన్ నగర్ వాసులు ప్రతిసారి అనేక ఇబ్బందులు పడుతున్నారని గత 8 సంవత్సరాలుగా జిహెచ్ఎంసి అధికారులకు అనేకసార్లు విన్నపాలు చేసిన ఫలితంగా నాలా పనులు జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్టాలిన్ నగర్ వరదనీటి నాలా పనులు ప్రజలకు ఇబ్బంది కలగకముందే రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అలాగే స్టాలిన్ నగర్ కు ఆనుకొని ఉన్న అదనంగా 160 మీటర్ల నాల పనులు కూడా వీటితో పాటు పూర్తి చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. నాలో పనులను సందర్శించిన వారిలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, నాయకులు ఈ భాగ్యమ్మ, ఎన్ నాగభూషణం, డి శ్రీనివాసులు, శంకర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళాభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## మహిళల గురించి మాట్లాడే నైతిక హక్క బిఆర్ఎస్ కు లేదు.

## తూడి.మేఘరెడ్డి శాసనసభ్యులు వనపర్తి

**నీలగిరి వార్త ..మే 31. వనపర్తి జిల్లా ప్రతినిధి.**



తెలంగాణ రాష్ట్రంలోని మహిళాల అభ్యున్నతే పరమావధిగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి.మేఘారెడ్డి గారు పేర్కొన్నారు. ఆదివారం పెబ్బేరు మండల కేంద్రంలోని సహారా ఫంక్షన్లో ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్ర మానికి వనపర్తి శాసనసభ్యులు తూడి. మేఘారెడ్డి గారు, జిల్లా అధ్యక్షులు కె.శివసేనరెడ్డి గార్లు హాజరై మాట్లాడారు..గత నియంత ప్రభుత్వ అవినీతి అక్రమాలను ఎండగట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు సేవ చేసేందుకే తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గారు ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఫైల్ పైనే సంతకం చేశారని ఎమ్మెల్యే చెప్పారు. కేవలం వనపర్తి నియోజకవర్గంకు సంబంధించి ఇప్పటివరకు 30 కోట్ల 29 లక్షల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని ఆయన తెలిపారు. రేషన్ కార్డులు లేక అవస్థలు ఎదుర్కొంటున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి రేషన్ కార్డులను అందజేస్తుందని కేవలం వనపర్తి నియోజకవర్గం లో 37,500 కొత్త రేషన్ కార్డులను ప్రజలకు అందజేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. రేషన్ కార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికి దేశంలోనే ఎక్కడా లేని విధంగా సన్న బియ్యాన్ని అందిస్తున్న ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పంపిన చేసిన బతుకమ్మ చీరలను మహిళలు ఏ ఒక్కరు ధరించలేదని కేవలం అవి వ్యవసాయ పొలాల్లో అడవి పందులు రాకుండా ఉండేందుకు కట్టుకునేందుకే పనికి వచ్చాయని ఆయన అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు నాణ్యవంతంగా ఉండడంతో మహిళలు సంతోషంగా ధరించి వస్తున్నారని ఆయన అన్నారు. 200 రూపాయల ఉచిత కరెంటు ఇచ్చి నిరుపేదలకు కరెంటు కష్టాలు దూరం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలకు చైర్మన్లుగా, ఆర్టీసీ బస్సులకు ఓనర్లుగా, సోలార్ ప్లాంట్లకు ఓనర్లుగా, ఎన్నో రకాలుగా మహిళలను చైతన్యవంతం చేస్తూ వారి ఆర్థిక పురోభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సూపర్ మార్కెట్లు రైస్ మిల్లులు గోదాముల సైతం మహిళల నిర్వహణతో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు నేడు మహిళల గురించి నాడు ఏ ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వలేదని ఇంట్లో కూతుర్ని ఇబ్బందులు పెట్టేవారు రాష్ట్రంలోని మహిళలను ఏ విధంగా మంచిగా చూస్తా రని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను చూసి కళ్ళు మండుతున్నాయని కుళ్ళుకొని చేస్తున్నారని అలాంటివారికి అభివృద్ధి సంక్షేమ ఫలాలే బుద్ధి చెబుతా యని ఆయన అన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు, ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, పెబ్బేరు మండల అధ్యక్షుడు రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్': రు.2 లక్షల విలువైన కృత్రిమ అవయవాల పంపిణీ





**కొవ్వు రు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు పట్టణం స్థానిక లిటరరీ క్లబ్ లో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ (డిడిపి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 30 మంది దివ్యాంగులకు సుమారు రు.2 లక్షల విలువైన జైపూర్ లెగ్స్, కాలిపర్స్ ను ఉచితంగా అందజేశారు.తెలుగు రాష్ట్రాల్లోని దివ్యాంగులకు అండగా ఉంటాం: ట్రస్ట్ చైర్మన్ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ లిప్రత్తిపాటి నాగరాజులి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని దివ్యాంగులు ఎవరైనా తమ ట్రస్ట్‌ను సంప్రదిస్తే కృత్రిమ అవయవాలు, ట్రై సైకిళ్లు, ఇతర ఉపకరణాలను ఉచితంగా అందించి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.ప్రభుత్వ సహకారం ఉంటుంది: మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సూరపనేని చిన్నిమాట్లాడుతూ.. దివ్యాంగుల కోసం దేవోక్తి ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ తరపున, అలాగే ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు.దాతలు, నిర్వాహకుల అండట్రస్ట్ గౌరవ డైరెక్టర్లు జోడాల వెంకట్, అంకం బాబు, ప్రవీణ్ లు మాట్లాడుతూ.. ట్రస్ట్ అభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొవ్వూరులో ట్రస్ట్‌కు మద్దతుగా నిలుస్తున్న వై.కె. శ్రీనివాస్, విల్సన్ రాజ్‌లకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగుల ఆనందం: "మా జీవితాల్లో వెలుగులు నింపి, నవ్వులు చిందించేలా చేస్తున్న దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్‌కు మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం" అని ఉపకరణాలు పొందిన దివ్యాంగులు భావోద్వేగంతో కృతజ్ఞతలు చాటుకున్నారు.ဂ ఈ కార్యక్రమానికి 4 జిల్లాల నుండి దివ్యాంగులు తరలివచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ దాత జోడాల రామాదేవితో పాటు ట్రస్ట్ సభ్యులు అనపర్తి రాజు, తొర్లపాటి రాజీవ్, కాట్రూ ప్రశాంత్ కుమార్, సాధానాల కిషోర్, నేరేడుమిల్లి ప్రకాష్, నేరేడుమిల్లి ప్రభాస్, కవల రోహిత్, అనిల్, శాత్విక్ తదితరులు

## మాజీ ఎమ్మెల్యే పెండ్యాల కృష్ణబాబు జయంతి వేడుకలు

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, దివంగత పెండ్యాల కృష్ణబాబు జయంతి వేడుకలు ఆదివారం గ్రామ ప్రజల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. కొక్కిరి పాటి శ్రీహరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా దొమ్మేరు గ్రామ లో గ్రామ ప్రజలు, అభిమానులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొక్కిరెడ్డి శ్రీహరి సమక్షంలో గ్రామ ప్రజల మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ప్రజా సేవలో ఆయన పాత్ర మరవలేనిది: కొక్కిరెడ్డి శ్రీహరి

ఈ సందర్భంగా కొక్కిరి పాటి శ్రీహరి మాట్లాడుతూ... కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి, దొమ్మేరు ప్రాంత ప్రజల శ్రేయస్సుకు మాజీ ఎమ్మెల్యే పెండ్యాల కృష్ణబాబు చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, నిరంతరం ప్రజా సేవే పరమావధిగా బతికిన ఆయన ఆశయాలను, స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచే ఉంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో దొమ్మేరు గ్రామ ప్రముఖులు, యువకులు, మహిళలు మరియు కృష్ణబాబు అభిమానులు పాల్గొని ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన

### ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మే 31 నీలగిరి వార్త**

నారాయణఖేడ్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి మరియు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వివిధ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన మరియు పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టుల పనుల సాధన గురించి సమగ్రమైన వివరణతో కూడిన మెమొరాండం (వినతిపత్రం) ను ముఖ్యమంత్రి గారికి అందజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు.నియోజకవర్గంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, నియోజకవర్గాన్ని సుభిక్షం చేయాలని కోరారు.రహదారుల విస్తరణ మరియు మౌలిక వసతులు గ్రామీణ మరియు ప్రధాన రహదారుల అభివృద్ధికి, పెండింగ్‌లో ఉన్న రోడ్ల నిర్మాణ పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నారాయణఖేడ్ ప్రాంత వెనుకబాటుతనాన్ని దూరం చేసేందుకు, నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో జరగాల్సిన అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్యాకేజీలు కేటాయించాలని కోరారు.నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చూపిన చొరవను ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి అభినందించారు. నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వినతిపత్రంలో పేర్కొన్న పెండింగ్ ప్రాజెక్టుల పనులను మరియు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి, వీలైనంత త్వరగా నిధులు విడుదల చేసి పనులు ప్రారంభమయ్యేలా చూస్తామని ముఖ్యమంత్రి గారు సానుకూలంగా హామీ ఇచ్చారు.




## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా

### మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ మే 31 నీలగిరి వార్త**


నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ కిషన్ నాయక్ తాండ కు చెందిన కద్ర నెహ్రూ నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్ మాజీ సర్పంచ్లు రాజు నాయక్, నర్సింలు, మాజీ ఎంపిటిసి బక్షిరామ్,నాయకులు మల్గొండ, మచ్చేందర్, సాయిలు, సురేష్, మున్నె నాయక్ తదితరులు ఉన్నారు.



## బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నా అంతర్జాతీయ టీటీ క్రీడాకారిణి నైనా జైస్వాల్, ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మే 31 నీలగిరి వార్త**

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బోరంచ గ్రామంలో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ టిటి క్రీడాకారిణి నైనా జైస్వాల్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు దర్శించుకున్నారు. ముందుగా నైనా జైస్వాల్ తన కుటుంబ సభ్యులతో కలిసి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి స్వగృహానికి విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనుపమ దంపతులు మరియు నైనా జైస్వాల్ గారు కలిసి బోరంచ గ్రామంలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించి, వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో దేశ కీర్తిని చాటిచెప్పిన నైనా జైస్వాల్ మన నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రముఖ క్షేత్రమైన బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషకరమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## గార్లపల్లి గ్రామం వద్ద సింగూర్ బ్యాక్ వాటర్ పై హై లెవెల్ వంతెన పనులను పరిశీలించిన దామోదర్ రాజానరసింహ

**సంగారెడ్డి జిల్లా నీలగిరి వార్త ప్రతినిధి మే 31**

సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలోని మునిపల్లి మండలం గార్లపల్లి గ్రామం వద్ద సింగూర్ బ్యాక్ వాటర్ పై రూ. 17.70 కోట్ల నిధులతో నిర్మిస్తున్న హై లెవెల్ వంతెన పనులను పరిశీలించారు.నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గార్లపల్లి గ్రామం నుండి మండల కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరం తగ్గి ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. అలాగే ఈ ప్రాజెక్టు ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు.





## పలువురుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ మే 31 నీలగిరి వార్త**

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం ఎన్ జీ హుక్రాన గ్రామానికి చెందిన యాదుల్ మియా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా మరియుఅతిమ్మెల్ గ్రామానికి చెందిన అజీజ్ మియా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి విట్టమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని ఇచ్చిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్ మాజీ సర్పంచులు నర్సింలు, రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ పెంటయ్య, నాయకులు మల్గొండ, మచ్చేందర్, సమీ, ఫసి, యాదయ్య తదితరులు ఉన్నారు.



## వడదెబ్బతో కూలీ మృతి.. శ్రీరాములపల్లిలో విషాదం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 31, నీలగిరి వార్త :**

జగిత్యాల జిల్లా శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఐలవేణి పోచయ్య (55), కులం ముదిరాజ్, వృత్తి కూలీ, వడదెబ్బ కారణంగా మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.

పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 29వ తేదీన ఉదయం 9 గంటల సమయంలో పోచయ్య భాసవేణి గంగాధర్‌కు చెందిన వ్యవసాయ భూమిలో గడ్డి కట్టలు మోయడానికి వెళ్లాడు. మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో ఇంటికి చేరుకున్న అనంతరం తీవ్ర అస్వస్థతకు గురై కళ్లు తిరిగి కిందపడిపోయాడు. అనంతరం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడంతో కుటుంబ సభ్యులు అతడిని జగిత్యాల క్రిటికల్ కేర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.వైద్యులు పోచయ్యకు వడదెబ్బ తగిలిందని నిర్ధారించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం అతడు మృతి చెందాడు. మృతుడి భార్య ఐలవేణి నరసవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గోదావరి జలాలు కామారెడ్డికి రావాలని జలసాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక బీఈడీ కళాశాలలోజల సాధన సమితి కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 20, 21, 22 ప్యాకేజీలో భాగంగా 22వ ప్యాకేజీ పనులు సాగటం లేదని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కామారెడ్డి లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 21, 22 ప్యాకేజీలను మార్చినటువంటి కెసిఆర్ ప్రభుత్వం ఎట్లాంటి నిధులు వెచ్చించకుండా తాత్సారం చేసింది. ఇప్పటికే పుష్కర కాలం గడిచిపోయింది . ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రాంత ప్రజలను మోసం చేస్తుందనీ అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన వక్తగా మాట్లాడిన రిటైర్డ్ ఇంజనీర్ గోపాల్ కేవలం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో, నిధులు ఇవ్వకపోవడంతో మాత్రమే ఈ ప్రాజెక్టు పనులు సాగటం లేదని 20వ ప్రాధాన్యతగా ఈ ప్రాజెక్టును నిర్ణయించిందని, దానికోసం ఈ ప్రాంత ప్రజలు ఉద్యమిస్తేనే తప్ప పనులు ప్రారంభం కావని అన్నారు. కేవలం 2000కోట్లతో మాత్రమే పూర్తయ్యే ఈ ప్రాజెక్టును ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. వేలాది కోట్ల రూపాయలతో ఇతర ప్రాజెక్టులకు కేటాయించుకుంటున్న ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. అందుకే ఈ ప్రాంత రైతాంగం ప్రభుత్వాలు చేస్తున్న మోసాల నుండి బయటపడి సరైన విధంగా ఉద్యమించాలని తెలియజేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మరొక వక్త రిటైర్డ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టు పేరున తెలంగాణ డబ్బులు పూర్తిగా తన సొంతంగా వాడుకున్నాడని తన ఫామ్ హౌస్ కు చుట్టుపక్కల ఉన్నటువంటి భూములను కొనుగోలు చేసి ఆ ప్రాంతానికి కాలేశ్వరం నీళ్లు తెచ్చుకున్నాడని తెలియజేశారు. నిర్లక్ష్యంతో ఈ ప్రాంత రైతులు మోసపోతున్నారని దానికి ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలని, ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలు రైతాంగం మేల్కొని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని తెలియజేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. హన్మండ్లు మాట్లాడుతూ గత 2005 సంవత్సరంలో బిబిపేట చెరువు నుండి నిజామాబాద్ కలెక్టరేట్ వరకు ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించిన నిజామాబాద్ కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు, ఈ ప్రాంతానికి గోదావరి జలాలే అత్యంత ప్రాముఖ్యమైనటువంటి విషయమని 22వ ప్యాకేజీని పూర్తి చేస్తేనే ఈ ప్రాంత రైతులు సుభిక్షంగా ఉంటారని తెలియజేశారు.



అధ్యక్ష వర్గం కన్వీనర్ జగన్నాథం మాట్లాడుతూ ఒకప్పుడు ఈ ప్రాంతానికి నీళ్లు రావని చెప్పినటువంటి నాయకులు తాగునీరు, సాగునీరు కోసం షబ్బీర్ అలీ చేసిన ప్రయత్నాన్ని అభినందించారనీ అదేవిధంగా ఈ 22వ ప్యాకేజీకి తగిన నిధులు ఏర్పాటు చేసి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కో కన్వీనర్ ఫిరంగి రాజేశ్వరి మాట్లాడారు ఈ ప్రాంత ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, తప్పక ఉద్యమిస్తేనే రైతులు బాగుపడతారని మండల కమిటీలు ఏర్పాటు చేసుకొని ఉద్యమించాలని కోరారు. కన్వీనర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా గోదావరి నీళ్ల కోసం ఉద్యమిస్తున్న ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వెంటనే 22 ప్యాకేజీ పనులు ప్రారంభించాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐఎం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా బిఎల్ఎఫ్ నాయకులు సిరిగాద సిద్దరాములు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ పీవీఎస్ఎన్ రాజు, కే శ్రీనివాస్. పి ఆంజయ్య, వెంకట లక్ష్మి, అనసూయ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

## అన్నదానానికి ముందుకు వచ్చిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ దంపతులు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డు లో శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయం ఆధ్వర్యంలో పౌర్ణమి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ దంపతులు ముందుకు రావడం జరిగింది,వారికి ఆలయ సేవకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రం చంద్రశేఖర్, డాక్టర్ బాలు మాట్లాడుతూ పౌర్ణమి రోజు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనే వారికి వంశ అభివృద్ధి జరుగుతుందని భారతీయ హిందూ సాంప్రదాయంలో తరతరాలుగా పౌర్ణమకు ఒక ప్రత్యేక స్థానం ఉందని పౌర్ణమి చంద్రనికి విశేషమైన శక్తి కలిగి ఉండడం జరుగుతుందని,ఈ రోజున ఎవరైతే అన్నదానం చేస్తారో వారి వంశము పౌర్ణమి నాటి చంద్రుని వలె అన్ని రంగాలలో వృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో 450 మందికి అన్నదానం చేయడం జరిగింది. గడిచిన మూడు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రతి నెల 251/- రూపాయలు చెల్లించి ఈ కార్యక్రమంలో పాల్గొని భగవత్ అనుగ్రహానికి పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.మరిన్ని వివరాలకు 9849601438 నెంబర్ కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమకొండ శ్రీనివాస్,ఎర్రం విజయ్ కుమార్,దొంతి సుధాకర్, కస్స వెంకన్న,ముప్పారపు రాజేందర్,కొమిరిశెట్టి దిగంబర్,మామిడి రాకేష్,శ్రీనివాస్ లు పాల్గొనడం జరిగింది.



# టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

డిసిప్లీనరీ కమిషన్ చైర్మన్ మల్లు రవి కి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు, సీనియర్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేసిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని పార్టీ నుండి సస్పెండ్ చేయవలెనని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి నేను ఐరేని సందీప్ ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు. ఫిర్యాదు చేయుచున్నాను.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మరియు కామారెడ్డి నియోజకవర్గంలో గత నాలుగున్నర, దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహ4శలు శ్రమిస్తూ, వేలాది మంది కార్యకర్తలకు మార్గదర్శకులుగా నిలిచిన రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పై పిసిసి జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యక్తిగత విమర్శలు పార్టీ శ్రేణుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి.గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్ లో వాడిన పదజాలం కాంగ్రెస్ పార్టీ సంస్థ గౌరవాన్ని తగ్గించే విధంగా ఉండడమే కాకుండా, బిజెపి ఎమ్మెల్యే వాడిన పదజాలాన్ని తను కూడా వాడి బిజెపి ఎమ్మెల్యేను సమర్థిస్తున్నట్టుగా ఉంది. ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కించపరిచే విధంగా పబ్లిక్ గా ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం క్రమశిక్షణ రాహిత్యమే.పార్టీలో కొనసాగుతూ పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరించడం, సీనియర్ నాయకుల ప్రతిష్టన దెబ్బతీయడం, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఆయన ప్రవర్తన కొనసాగుతోంది. గతంలో ఇతర పార్టీల్లో కూడా ఇలాంటి వివాదాస్పద వైఖరి కారణంగా పార్టీ నుండి సస్పెండ్ కు గురైన వ్యక్తి, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో కూడా అదే ధోరణిని కొనసాగించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఇది మొదటిసారి కాదు. ఇప్పటికే పలుమార్లు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే విధంగా వ్యాఖ్యలు చేసినప్పటికీ మార్పు కనిపించకపోవడం బాధాకరం. ఇలాంటి చర్యలు కార్యకర్తల్లో అయోమయాన్ని సృష్టిస్తూ ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూర్చే పరిస్థితిని తీసుకొస్తున్నాయి.అందువల్ల పార్టీ గౌరవాన్ని, కార్యకర్తల ఆత్మవిశ్వాసాన్ని కాపాడేందుకు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పై తక్షణమే కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకొని పార్టీ నుండి సస్పెండ్ చేయవలసిందిగా కామారెడ్డి నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు మరియు పార్టీ శ్రేణుల తరఫున







వినమ్రంగా కోరుతున్నాము.ఇతని గత చరిత్ర మొత్తం అక్రమాలు చేయడం బెదిరించడం భూకబ్జాలు చేయడం పేలుడు పదార్థాల వ్యాపారం చేయడం జైలుకు వెళ్లి రావడం మున్సిపల్ చైర్మన్ భర్తగా ఉండి అందులో దొంగతనంగా మున్సిపల్ పాత సామాన్లు అమ్ముకోవడం 420 కేసులు ఎన్నో నమోదయ్యాయి. అతను కాంగ్రెస్ పార్టీలో తన అక్రమాలకు కప్పిపుచ్చుకోవడం తన ఆత్మ రక్షణ కోసమే పార్టీలో కొనసాగుతున్నాడు తప్ప పార్టీ శ్రేయస్సు కోసం పార్టీ అభివృద్ధి కోసం మాత్రం లేదు ఇప్పటికైనా ఇతడిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీ మనుగడకే కష్టమవుతుంది.

# ఘనంగా వాసవి పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల రజతోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త**

కామారెడ్డి పట్టణంలోని స్థానిక వరలక్ష్మి గార్డెన్‌లో వాసవి పబ్లిక్ స్కూల్ 2000-2001 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ (రజతోత్సవ) ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు అత్యంత వైభవంగా, ఘనంగా జరిగింది. పాఠశాల వదిలి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమకు విద్యాబుద్ధులు నేర్పి, క్రమశిక్షణను అలవర్చి, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన గురువుల పాత్రను కొనియాడారు. “మా ఎదుగుదలలో కీలక పాత్ర పోషించి, మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన గురువులకు హృదయపూర్వక కృతజ్ఞతలు” అని వారు భావోద్వేగంతో చాటారు. తమ గురుదేవుల దర్శనం సదా ఆనందదాయకమని, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తమపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ రజతోత్సవ వేడుకలకు నాటి ఉపాధ్యాయులను, గురువులను విద్యార్థులు ప్రేమతో ఆహ్వానించి, వారిని ఘనంగా సత్కరించారు. సుదీర్ఘ కాలం తర్వాత సహచర విద్యార్థులను, గురువులను కలుసుకోవడంతో వరలక్ష్మి గార్డెన్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉద్యోగుల మే నెల వేతనం నుండి ఈ హెచ్ ఎస్ కోసం 1.5% వేతనాన్ని బలవంతంగా మినహాయింపు చేయడాన్ని టిపిటిఎఫ్ సంగారెడ్డి జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుంది.

### విధివిధానాలు రూపొందించకుండా మినహాయించిన వేతనాన్ని ఉద్యోగుల ఎకౌంటుకు జమ చేయాలి.-టీపీటీఎఫ్

**సంగారెడ్డి జిల్లా నీలగిరి వార్త: మే 31**

ప్రభుత్వం ఎంప్లాయిస్ ఆరోగ్య పథకం కోసం ఉద్యోగుల మే నెల వేతనం నుండి ఒకటి పాయింట్ ఐదు శాతం మినహాయిస్తూ పేస్లిప్స్ జనరేట్ చేశారు. ఆరోగ్య పథకానికి సంబంధించి విధివిధానాలు రూపొందించకుండా, కనీసం డ్రాయింగ్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం దొడ్డిదారిన ఉద్యోగుల వేతనం నుండి 1.5 శాతం మినహాయింపు చేయడాన్ని ట్రూఖీ సంగారెడ్డి జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము. రాష్ట్రంలోని ఏ హాస్పిటల్స్ లో ఈ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తున్నారనే స్పష్టత లేదు. భార్యాభర్తలు ఉద్యోగులైన సందర్భాలలో, తల్లిదండ్రులు ఉద్యోగులైన సందర్భాల్లో, వేతన మినహాయింపులు ఏ విధంగా చేస్తారనే నిబంధనలు రూపొందించకుండానే ప్రతి ఉద్యోగి నుండి మినహాయింపు చేశారు. ఇది ఏకపక్ష నిర్ణయంగా దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాము.హెల్త్ కార్డులు జారీ చేయకుండా, టీచర్ల సమ్మతి తీసుకోకుండా కనీసం ు+జుజీూజ నాయకుల దృష్టికి తేకుండా ఏకపక్షంగా మినహాయించిన 1.5 శాతం వేతనాన్నీ ఉద్యోగుల ఎకౌంటుకు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేనట్లయితే ప్రభుత్వ అసంబద్ధ విధానాల పైన టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని. టిపిటిఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.సోమ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.లక్ష్మయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు నాసెర్ పటేల్, జనార్ధన్ రెడ్డి, ఎష్ట.విజయ భాస్కర్, రాష్ట్ర కౌన్సిలర్ జీవన్ రావు, జిల్లా కార్యదర్శులు అశోక్, జగన్నాథం, మేకల శ్రీనివాస్, సంజీవ్ కుమార్ గౌడ్, చంద్రశేఖర్ తదితరులు తెలిపారు.

# సెల్‌ఫోన్ మాయలో రూ.5.50 లక్షలు మాయం..!

## క్షణిక అజాగ్రత్తతో భారీ చోరీ


**అహ్మదాబాద్, మే 31నీలగిరి వార్త: ):**

గుజరాత్‌లో పట్టపగలే జరిగిన ఓ చోరీ ఘటన సంచలనం రేపింది. సెల్‌ఫోన్‌లో మునిగిపోయిన వ్యక్తి అజాగ్రత్తను ఆసరాగా చేసుకున్న దొంగ కేవలం కొన్ని సెకన్ల వ్యవధిలో రూ.5.50 లక్షల నగదుతో పరారైన ఘటన వెలుగులోకి వచ్చింది.అహ్మదాబాద్ నగరంలోని రద్దీ ప్రాంతమైన మానెక్ చౌక్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ బులియన్ మార్కెట్ వ్యాపారి ఉద్యోగి నగదు ఉన్న బ్యాగ్‌తో నడుచుకుంటూ వెళ్తూ సెల్‌ఫోన్ చూస్తూ పరధ్యానంలో ఉన్నాడు. ఈ క్రమంలో అతని వెనుక నుంచి నిశితంగా గమనిస్తూ వచ్చిన ఓ దొంగ, ఉద్యోగి అజాగ్రత్తను ఆసరాగా చేసుకుని చాకచక్యంగా బ్యాగ్‌ను తెరిచి అందులో ఉన్న రూ.5.50 లక్షల నగదును అపహరించి అక్కడి నుంచి పరారయ్యాడు.కేవలం కొన్ని సెకన్ల వ్యవధిలో జరిగిన ఈ చోరీ ఘటన సమీపంలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డైంది. సినిమా సన్నివేశాన్ని తలపించేలా జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.పోలీసుల హెచ్చరిక: రద్దీ ప్రాంతాల్లో నడుస్తూ సెల్‌ఫోన్‌లో పూర్తిగా మునిగిపోవడం ప్రమాదకరమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా నగదు, విలువైన వస్తువులు లేదా బ్యాగ్‌లతో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. క్షణిక అజాగ్రత్త భారీ నష్టాలకు దారితీయొచ్చని, ఫోన్ చూస్తూ నడిచేటప్పుడు చుట్టూ ఉన్న పరిస్థితులపై కూడా దృష్టి పెట్టాలని ప్రజలకు సూచించారు.

# చిన్నారులను ఆశీర్వదించిన రాయల

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**


నేలకొండపల్లిమండలం లోని కోరట్లగూడెం లో ఆదివారం చిన్నారులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆశీర్వదించారు. గ్రామం లోని బచ్చలకూరి నాగేశ్వరరావు–సునీత కుమారుడు, కుమార్తె కార్తీక్, కార్తీక ల పుష్పాలంకరణ, పంచెకట్టు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, × జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# వడదెబ్బ కు వానరం మృతి.. ఘనంగా అంత్యక్రియలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

నేలకొండపల్లి మండలం లో ఎండ తీవ్రత కు వానరం మృతి చెందటంతో...గ్రామస్తులు అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని మంగాపురంతండా లో ఆదివారం ఓ వానరం ఎండ తీవ్రత కు గ్రామస్తులు చూస్తుండుగానే...ప్రధాన సెంటర్ లో కుప్పకూలింది. గత కొంత కాలం నుంచి గ్రామంలో రామాలయం దగ్గర నిత్యం సంచరిస్తుంది. రామాలయం వద్ద ఎండ దెబ్బకు మృతి చెందటంతో గ్రామస్తులు వానరంకు కుంకమ్మ చల్లి...డప్పు వాయిద్యాలతో...అంత్యక్రియలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు దీర్ఘావత్ రాధాకృష్ణమూర్తి, కోటేశ్వరరావు, నాగరాజు, తేజావత్ శంకర్, బీ.వెంకటేశ్వర్లు, తేజావత్ మల్లిఖార్జున్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.





# దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి ఓటర్ల సవరణ పై అవగాహన కల్పించాలి.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

నేలకొండపల్లి మండలం దేశాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని బీజెపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మన్ కి బాత్ కార్యక్రమం ను ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ పథకాల పై ప్రజలలో చైతన్యం కల్పించాలని సూచించారు. ఓటర్ల సవరణ, ఎస్.ఐ.ఆర్. కార్యక్రమం పై అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మన్ కి బాత్ కార్యక్రమంలోని ప్రధాన అంశాల ను క్షేత్ర స్థాయిలో ప్రచారం । × నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలకు కేంద్రం అందించే నిధుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పచ్చిరొట్ట విత్తనాలు సరిపడా సొసైటీలలో సిద్ధంగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ఉపాధ్యాక్షుడు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష్, తొగాటి నాగచారీ, పిట్టల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానం

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**

**గోదావరి పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం**

**కూసుమంచి దేవాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మే-31:**

మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ,అభివృద్ధి పనులకు రూ.3 కోట్ల 30 లక్షల 50 వేల వ్యయంతో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు దేవుళ్లు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని, అయితే ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా పనిచేస్తోందన్నారు. ప్రతి మతం యొక్క ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల సమ్మక్క– సారలమ్మ జాతరను అత్యంత ఘనంగా నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు.ప్రస్తుత ముఖ్యమంత్రి భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి 350 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారని, మరో వారం నుంచి పది రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భద్రాచలం ఆలయ పరిసర ప్రాంతాల్లో భూసేకరణ కోసం ఇప్పటికే 68 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి ప్రాంతాలు అన్ని దేవాలయాలు అభివృద్ధికి మొత్తం వెయ్యి కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగానే గణపేశ్వరాలయం అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి కూడా ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గణపేశ్వరాలయం ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆధ్యాత్మిక క్షేత్రమని అన్నారు. 3 కోట్ల 30 లక్షల వ్యయంతో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో రహదారులు, విద్య, దేవాలయాలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల సమ్మక్క–సారలమ్మ జాతర అభివృద్ధి పనులను స్వల్ప వ్యవధిలోనే విజయవంతంగా పూర్తి చేసినట్లుగానే, గణపేశ్వరాలయం అభివృద్ధి పనులను కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, డీఈ, ఏఈలు, డీపీఓ రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, అర్చకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న.

# వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో భాగంగా కొత్త వాడకు చెందిన మున్సిపల్ ఉద్యోగి రాటి పెల్లి నరసింహారావు ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమ విన్నర్ విల్ క్లబ్లో జరిగింది ఈ పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి శాలువాతో సత్కరించి అనంతరం రాజనాల మాట్లాడుతూ మున్సిపల్ నీటి సరఫరా ఉద్యోగ గత 42 సంవత్సరాలు సేవలందించి తనదైన శైలిలో మున్సిపాలిటీకి ఎలిమెంట్ సేవలు చేసినారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ టి రమేష్ బాబు రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పాలారపు కృష్ణమూర్తి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ మట్టవాడ కుమార్ ఏఈలు డిఈలు సహచర మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# కుమారస్వామి కుటుంబానికి విశ్వనాథ కాలనీవాసుల ఆర్థిక సాయం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

41వ డివిజన్ శంభునిపేట విశ్వనాథ కాలనీకి చెందిన సింగారం కుమారస్వామి అనే వ్యక్తి వారం రోజుల క్రితం వడదెబ్బతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన పరిస్థితి విషమించి మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమారస్వామి మరణంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళింది. ఆయన రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిని గమనించిన స్థానిక కాలనీవాసులు మానవత్వంతో స్పందించారు.

ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో విశ్వనాథ పరపతి సంఘం తరపున ?10,000, అలాగే కాలనీవాసులు అందరూ కలిసి సేకరించిన మరో ?20,000, మొత్తంగా ?30,000 ఆర్థిక సహాయాన్ని ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుకాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్, లయన్స్ క్లబ్ సభ్యులు చల్లమల్ల సత్యనారాయణ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కర్నే వాసుదేవ్, ప్రభుత్వ ఉద్యోగి చిలుకల జగదీశ్వర్, మార్గదర్శి మేనేజర్ ఆకావరపు లక్ష్మణమూర్తి, బిల్డర్ సంజీవ్, బత్తిని వెంకన్న, రిటైర్డ్ పోలీస్ ఉద్యోగి ముచ్చ వెంకట్ రెడ్డి, వేముల శ్రీకాంత్, పల్లకొండ సురేష్, ఆకులపల్లి శ్రీనివాస్, ఇంజమూరి రాజేందర్, రావుల రాజేశ్వర్, రాజా రతన్ కుమార్ , ఎర్రంశెట్టి సంపత్ కుమార్ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాధితులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# పదవీ విరమణ పొందిన పోలీసులను సత్కరించిన అధికారులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి ఆదివారం పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులను పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పరిపాలన విభాగానికి చెందిన ఆదనపు డిసిపి తో పాటు ఇతర పోలీస్ అధికారులు పదవీ విరమణ చేసిన ఎస్.ఐ యం. డి నజీర్, ఆర్. ఎస్. ఐ రవికుమార్, ఏ. ఆర్.ఎస్. ఐ లు రమేష్ , మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు నారాయణ, అశోక్ లను అధికారులను పూలమాల వేసి, శాలువ కప్పి ఘనం సత్కరించి జ్ఞాపిలను అందజేశారు. ఈ సందర్భంగా ఆదనపు డిసిపి మాట్లాడుతూ పదవీ విరమణ పోలీస్ ఆధికారులు అనంతరం కుటుంబ సభ్యులతో గడపాలని, ఏదైన సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని, ముఖ్యంగా పదవీ విరమణ అనంతరం ప్రభుత్వ ప్రయేజనాల ద్వారా వచ్చే డబ్బు ఏవరికి అప్పుగా ఇవ్వకుండా జాగ్రత్తగా తమ కుటుంబాల అవసరాల కోసం వినియోగించుకోవాలని ఆదనపు డిసిపి తెలిపారు. ఈ కార్యక్రమములో ఏ. ఆర్ ఆదనపు డిసిపి సురేష్ కుమార్ , శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, ఆంతయ్యా, ఆర్. ఐ లు సతీష్, శ్రీధర్ , ఆర్. ఎస్. ఐ శ్రావణ్ కుమార్ తో పాటు పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# నిజమైన ఉద్యమకారులను గుర్తించాలి: ఎస్కే చాంద్

## - రామన్నపేట మండల ఉద్యమకారుల వివరాలను కేకే కమిటీకి అందిస్తాం



**నీలగిరి వార్త మే 31రామన్నపేట ప్రతినిధి**

బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన ఉద్యమకారుల ఫోరం ప్రతినిధుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే చాంద్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీ నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు.రామన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న నిజమైన ఉద్యమకారులను ఉద్యమకారుల ఫోరం తరఫున గుర్తించి,వారి వివరాలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీకి సమర్పిస్తామని తెలిపారు. ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన వారిని గుర్తించి తగిన గుర్తింపు, ప్రాధాన్యం కల్పించాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు నోముల శంకర్,ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఇమామ్,రాష్ట్ర నాయకుడు గడ్డం యాదగిరి, మండల నాయకులు కొండ మల్లేష్,

రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్కే చాంద్



కైరం కొండ సంతోష్,మధ్యగల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్లతో మంత్రి ఉత్తం వరి కొనుగోలు పై రివ్యూ

## పాలుగోన్నా డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**నీలగిరి వార్త మే 31.వనపర్తి జిల్లా ప్రతినిధి.**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులతో, జిల్లా కలెక్టర్లతో, జిల్లాఅధికారులతో నీటిపారుదల, పౌరసరుపరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, వరి కొనుగోలు పై రివ్యూ మీటింగ్ జరిగింది. రివ్యూ మీటింగ్ లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు ప్రక్రియలోధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి అని అన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని స్థానిక నాయకులు, రైతులు నా దృష్టికి తెచ్చారు, కాబట్టి జిల్లా అధికారులు రైస్ మిల్లర్లతో ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైతులు అధైర్య పడవద్దని పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు.





# హిర ఫౌండేషన్ కరీంనగర్ ఔదార్యం..

## బక్రీద్ పండుగ సందర్భంగా పేదలకు ఉచితంగా మాంసం పంపిణీ

**నీలగిరి వార్త ప్రతినిధి కరీంనగర్, మే 31:-**

నగరంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన హిర ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని పేదలకు ముస్లింలకు బక్రీద్ పండుగ సందర్భంగా ఉచితంగా మాంసం పంపిణీ చేసి ఔదార్యాన్నీ చాటారు. ఈ సందర్భంగా హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ మొహియుద్దీన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని 80 గ్రామాలతో పాటు, పలు హామ్లెట్ పల్లెల్లో 4,570 కుటుంబాలకు బక్రీద్ పండుగ సందర్భంగా ఉచితంగా ఖుర్బానీ మాంసాన్ని పేదలకు, ముస్లింలకు కలిపి పంపిణీ చేశామన్నారు. హజ్రత్ ఇబ్రహీం అలైహివ సలాం, హజ్రత్ ఇస్మాయిల్ అలైహివ సలాంలా త్యాగాలకు స్మృతిగా సున్నత్ పై అమలు చేసి, అల్లాహ్ ను మెప్పు పొందాలని, ధనవంతుడు ఖచ్చితంగా ఖుర్బానీ ఇవ్వాలని, అందులోని మాంసాన్ని మూడు భాగాలు చేసి, పేదలకు మాంసాన్ని పంపిణీ చేయాలని మహానియ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సెలవిచ్చారని పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా హిర ఫౌండేషన్ కరీంనగర్ కుల మతాలకతీతంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రంజాన్ మాసంలో పేదలకు, అనాథలకు, బియ్యం, వంట సామగ్రి, బట్టలు అందించడం, బక్రీద్ మాసంలో మాంసం , సామాజిక, ఆర్థిక సాయం వంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందన్నారు.




# చిన్ననాటి జ్ఞాపకాలు పదిలం

## క్లాస్‌మేట్స్ స్నేహబంధం చిరస్థాయిగా నిలిచింది

## మునిపంపుల జడ్పీహెచ్ఎస్ 1992-93 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## గణిత ఉపాధ్యాయుడు కనకాచారికి ఘన సన్మానం

**నేటి వాస్తవాలు ప్రతినిధి రామన్నపేట, మే 31:**

చిన్ననాటి జ్ఞాపకాలు ఎప్పటికీ చెరగని మధుర స్మృతులని, పాఠశాల రోజుల్లో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం నిలిచి పోతాయని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. రామన్నపేట మండలంలోని మునిపంపుల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1992-93 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా దాదాపు మూడు దశాబ్దాల అనంతరం కలుసుకున్న సహ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని ఆనందాన్ని పంచుకున్నారు. చిన్ననాటి అనుభవాలు, పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలు, ఉపాధ్యాయుల బోధన, విద్యార్థి దశలో జరిగిన విశేషాలను గుర్తుచేసుకుంటూ రోజంతా సందడి చేశారు.తమకు విద్యా బోధన చేసి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు మార్గనిర్దేశం చేసిన నాటి గణిత ఉపాధ్యాయుడు కనకా చారిని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల



సేవలు సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని, గురువుల పట్ల గౌరవం ప్రతి ఒక్కరిలో ఉండాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గంటెపాక ముత్యాలు, ఎండి లతీఫ్, మేకల దుర్గయ్య, ఉడతల శ్రీనివాస్, పల్లివాడ సర్పంచ్ కె. శ్రీనివాస్, పావురాల శ్రీనివాస్, గంగాధరి గోపాల్, ఎండి జాఫర్, విమల,ఊట్కూరు నరసింహ,సౌల మల్లేష్, మామిళ్ల సత్యనారాయణ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఘనంగా నిర్వహించిన ఈ పి ఎల్ సీజన్--3 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం

**నీలగిరి వార్త మే 31శేరిలింగంపల్లి ప్రతినిధి(అశోక్)**

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మియాపూర్‌లోని నీలిమా గ్రీన్స్‌లో నిర్వహించిన ఈ పి ఎల్ సీజన్--3 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెట్టి కుసుమ కుమార్ , ఏ ఐ సి సి కార్యదర్శి, కె జి ఎఫ్ వ్యవస్థాపకులు ,అధ్యక్షులు, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ , టి పి సి సి ప్రధాన కార్యదర్శి, చందన్‌ఇండియన్ క్రికెట్ ప్లేయర్ హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లు, రన్నరప్ జట్లు మరియు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు ట్రోఫీలు, మెడల్స్ , ప్రశంసా పురస్కారాలను అందజేశారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్, ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డులను విశేష ప్రతిభ, క్రమశిక్షణ , క్రీడాస్ఫూర్తి ప్రదర్శించిన క్రీడాకారులకు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం మరియు పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువ క్రికెటర్లకు ఉత్తమ వేదికను కల్పిస్తూ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన యలమంచి ఉదయ్ కిరణ్ , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మనస్ ముత్తవరపు , సి వో ఈ సి క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు, అలాగే కోచ్‌లు దివాకర్ , విష్ణు లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్ , కావూరి ప్రసాద్ , కట్ల శేఖర్ రెడ్డి , రవీందర్ రెడ్డి , నడిమింటి కృష్ణ , అశోక్ , శ్రీ మూర్తి , రావిపాటి



వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, బాబ్జీ , సత్యనారాయణ , సాంబయ్య , సాయి కృష్ణ , రవి కుమార్, బాల సరస్వతి , నర్సింలు , విజయలక్ష్మి, నరేందర్ , చంద్రమౌళి , రావిపాటి కోటేశ్వరరావు, రఘునాథ్ , గోపీనాథ్ , సుబ్బారాయుడు , రమణ , శరత్ , సంజయ్ , వినోద్ , కృష్ణ , వాసు , భార్గవ్ , ఉదయ్, తేజ, రామ్, నాని , సుబ్బారావు , రామ్మోహన్, వైభవ్, నవీన్ , నిశాంత్, దివాకర్ , గిరి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.అలాగే పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు, తల్లిదండ్రులు, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, క్రీడాభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందరి సహకారం, భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చింది.చివరగా విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేయడంతో పాటు ఘనమైన సంబరాల మధ్య కార్యక్రమం ముగిసింది.

# మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ


**నీలగిరి వార్త మే 31 శేరిలింగంపల్లి ప్రతినిధి (అశోక్)**

శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలో మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతుల మీదుగా నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, మిరియాల ప్రీతమ్ మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, సామాజిక సంక్షేమం వంటి అనేక రంగాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. నిరుపేదల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ, సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళల సాధికారతకు తోడ్పడే ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల రాఘవరావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , నర్నె శ్రీనివాస్ , సుబ్బారావు , త్రినాథ్ , కృష్ణ , పరదేశి నాయుడు , ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు అందించిన సహాయానికి మిరియాల ప్రీతమ్ కి, ట్రస్ట్ ప్రతినిధులకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.





# రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్ రాచకొండ శ్రీనివాసరావు అకాల మరణం



**(సూర్యాపేట జిల్లా నీలగిరి వార్త మేం 31 )**

హుజూర్ నగర్ వాస్తవ్యులు రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్ రాచకొండ శ్రీనివాసరావు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్‌లో ఈ నెల 29వ తేదీ రాత్రి హఠాన్మరణం చెందారు.నిబద్ధతతో పనిచేసిన ప్రభుత్వ అధికారిగా శ్రీనివాసరావు పేరు తెచ్చుకున్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ౧చీ+ూ అధ్యక్షుడిగా కూడా ఆయన కృషి చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము

**అంత్యక్రియల వివరాలు**

రాచకొండ శ్రీనివాసరావు అంత్యక్రియలు ఈ రోజు సాయంత్రం హైదరాబాద్, మేడ్చల్‌లో నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# పుర ప్రముఖులకు జిల్లా ఆవోప సన్మానం.

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)

కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోప ) అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, ఐత ఈశ్వర్ ప్రసాద్ ల ఆధ్వర్యం లో వివిధ రంగాల్లో ఉన్న పుర ప్రముఖులకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక ప్రైవేటు హోటల్ లో జిల్లా ఆవోప సమావేశంలో నిర్వహించారు. ఇటీవల కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ మెంబర్ అయిన కన్న కృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి టెంపుల్ చైర్మన్ చిట్టిమల శ్రీనివాస్, శ్రమశక్తి అవార్డు గ్రహీత కొండూరు శ్రీనివాస్, వాసవి కన్యకా పరమేశ్వరి టెంపుల్ ఉపాధ్యక్షులు గంజి స్వరాజ్ బాబు, తొడుపునూరి దశరథం, డిసిసి లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్ లను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతలు కన్న కృష్ణ, చిట్టుమల్ల శ్రీనివాస్, కొండూరి శ్రీనివాస్, టి దశరథం, కొత్త ప్రకాశ్ మాట్లాడుతూ నేటి సమాజం లో వైశ్యులందరూ అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని , రాజకీయాలకు అతీతంగా వైశ్యుల కోసం అందరూ సహకరించాలని, దాన ధర్మం లోనే కాకుండా రాజకీయాల్లో కూడా మన సత్తా చాటాలని కోరారు . అనంతరం జమ్మికుంట ఆవోప లతో పాటు పబ్బ అరుణ సన్మాన గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కట్కూరి సుధాకర్, పట్టణ అధ్యక్షుడు నలుమచు సుదర్శన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలి-సిపిఐ డిమాండ్.

కోటగిరి, మే 31, నీలగిరి వార్త ప్రతినిధి.

కోటగిరి మండల కేంద్రంలోని యశశ్రీ స్కూల్లో సిపిఐ మండల విస్తృత సమావేశం ఏ.విట్టల్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ దుబాస్ రాములు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నైజేషన్ విధానంతో కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు యాప్ కూలి ముఖాన్ని గుర్తించలేక అధికారులు పలుమార్లు ప్రయత్నించిన ఫోటో క్యాప్చరింగ్ కాకపోవడంతో సమయం వృధా అవుతున్నది పనిచేస్తున్న కూలీలకు త్రాగునీరు ఎండలకు తట్టుకోవడానికి ఇతర ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారు పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించడంతోపాటు రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం పండించినటువంటి వడ్లను కొనుగోలు చేసి మద్దతు ధర పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు నల్ల.గంగాధర్, సిపిఐ మండల కార్యదర్శి కొట్టే.ప్రసాద్,





## వాహనం యొక్క అసలు రిజిస్ట్రేషన్ నంబరును మార్చి, నకిలీ నంబర్ ప్లేట్‌ను ఉపయోగిస్తున్న ఒక నిందితుడి ప్రమేయాన్ని

(హైదరాబాద్ నీలగిరి వార్త మేం 31 )

సిటీ ట్రాఫిక్ పోలీస్ గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగా, హైదరాబాద్ సిటీ పరిధిలోని సుల్తాన్ బజార్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి, తన ద్విచక్ర వాహనం యొక్క అసలు రిజిస్ట్రేషన్ నంబరును మార్చి నకిలీ నంబర్ ప్లేట్‌ను వాడుతున్న నిందితుడు ఖాంచందాని బలరామ్ (తండ్రి: దివంగత జషన్మల్, వయస్సు 59 సంవత్సరాలు, నివాసం: హిమాయత్‌నగర్, హైదరాబాద్) ను అరెస్ట్ చేశారు.తనిఖీ సమయంలో, నిందితుడైన ఖాంచందాని బలరామ్ ట్రాఫిక్ చలానాల నుండి తప్పించుకోవడానికి మరియు అధికారులను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో—ాని బలరామ్‌కు ూవవ. 41 జతీూ.జ కి సమానమైన దీచీూ యొక్క ూవవ. 35 (3) కింద నోటీసు జారీ చేయబడింది. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ మరియు సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ల సమన్వయ ప్రయత్నాల ద్వారా ఈ కేసును గుర్తించారు నకిలీ లేదా మార్చబడిన నంబర్ ప్లేట్లను ఉపయోగించడం అనేది భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) మరియు మోటారు వాహనాల చట్టం ప్రకారం తీవ్రమైన మరియు శిక్షార్హమైన నేరమని, ఇటువంటి ఉల్లంఘనలపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ప్రజలను హెచ్చరిస్తున్నారు. నకిలీ/మార్చబడిన నంబర్ ప్లేట్లను ఉపయోగించే వాహనాలను గుర్తించడానికి మరియు వాహనాల కదలికలను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం జజుఎ సర్వైలెన్స్ మరియు (ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్) కెమెరాలతో కూడిన అధునాతన సాంకేతిక వ్యవస్థలను కలిగి ఉంది.వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ల దుర్వినియోగానికి సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్నా పౌరులు వెబ్‌సైట్ ద్వారా, ఈమెయిల్ ఐడి ద్వారా, లేదా ఇ-చలాన్ ట్రాఫిక్ వాట్సాప్ మొబైల్ నంబర్ ద్వారా నివేదించవలసిందిగా కోరారు డి. జోయల్ డేవిస్, జాయింట్ కమిషనర్ (ట్రాఫిక్),హైదరాబాద్ సిటీ.

## జేపీసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో.

# ఉద్యోగ "విరమణ" సన్మాన మహోత్సవం

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)

తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలం పాటు ప్రజాసేవలో విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం నిర్వహించారు. టీ ఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర టీ ఎన్జీవోల అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలో సూపరింటెండెంట్‌గా సేవలందించి పదవీ విరమణ పొందిన చింతలపల్లి రాజు రెడ్డి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించి, ఉద్యోగ జీవిత అనుభవాలను సమాజానికి ఉపయోగపడే విధంగా పుస్తక రూపంలో అందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం చింతలపల్లి రాజు రెడ్డి, ఇరిగేషన్ శాఖకు చెందిన ఒంటెల వెంకటరెడ్డి, రవీందర్‌లను ఘనంగా సన్మానించారు. సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమైన ప్రక్రియ అయినప్పటికీ వారు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగుల హెల్త్ కార్డుల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిల చెల్లింపుల విషయంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు



చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏల అంశాలపై కూడా ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగులు నీతి,నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వానికి, ప్రజలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అవినీతి చర్యలకు దూరంగా ఉండి కుటుంబాల గౌరవాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, టీజీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్, టీఎన్జీవోల జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మిందర్ సింగ్ సురేష్, మామిడి రమేష్, పోల్ కిషన్, గోవిందపతి శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, నాగభూషణం, సందీప్, అస్గర్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణాభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం


నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### రోడ్డు వెడల్పు పనులు పరిశీలించిన విప్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయం ముందు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా వేములవాడ పట్టణ అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రులు, దేవదాయ శాఖ జిల్లా మంత్రుల సహకారంతో పనులను వేగవంతం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.రాజన్న ఆలయంలో సుమారు రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగా ఆలయం ముందు నుంచి బ్రిడ్జి వరకు 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. నిర్వాసితులు, దుకాణదారులు, పట్టణ పెద్దలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ పనులు ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు.ఈ రోడ్డుకు సంబంధించి సుమారు రూ.6.50 కోట్ల అంచనా వ్యయంతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయనీ, కాంట్రాక్టర్ త్వరితగతిన పనులు పూర్తి చేసి అప్పగిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరితగతిన తారు రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు వేములవాడ పట్టణంలో బ్యూటిఫికేషన్ పనుల కోసం రూ.2.60 కోట్లతో చర్యలు తీసుకున్నామని, సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వనమహోత్సవం సందర్భంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక మొక్కలు నాటాలని నిర్ణయించినట్లు చెప్పారు.అలాగే అన్నదాన సత్రం పనులు రూ.35 కోట్లతో కొనసాగుతున్నాయని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భీమేశ్వర ఆలయాన్ని రూ.6 కోట్లతో ఆధునికరించినట్లు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి పూర్తయ్యే వరకు భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు.బద్ది పోచమ్మ ఆలయం వద్ద కూడా పనులు వేగంగా జరుగుతున్నాయని, అక్కడి నిర్వాసితులకు సెటర్లు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు కొండా శేఖర్, అన్నారపు శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ , తోటరాజు,









నాయకులు కూరగాయల కొమురయ్య, సాగరం వెంకటస్వామి, సిరిగిరి శ్రీకాంత్, నాగరాజు ,తోట లహరి, పులి రాంబాబు, అనిల్, నాగుల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందన

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన 6వ తరగతి విద్యార్థిని గాజుల వివేక అత్యున్నత ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించినట్లు కరీంనగర్ పట్టణంలో శనివారం సాయంత్రం ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా బ్లాక్ బెల్ట్ కరాటే గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం నిర్వహించారు. ఈ టెస్ట్ లో వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన 6వ తరగతి విద్యార్థిని గాజుల వివేక అత్యున్నత ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించినట్లు కరస్పాండెంట్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ తెలిపారు. కరాటే పోటీల సందర్భంగా అతి చిన్న వయసులోనే బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థినినీ కరెస్పాండెంట్ అభినందించారు. బ్లాక్ బెల్ట్ సాధించేందుకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ తో పాటు సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీ సన్నిధి వెంకటకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతగానో తోడ్పడుతుందని, ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవాలని సూచించారు.



## కామారెడ్డిలో అహల్యాబాయి హోల్కర్ 301వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సామాజిక సమరసత వేదిక కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో అహల్యాబాయి హోల్కర్ 301వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీఆర్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా సహ సంయోజక్ బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ, అహల్యాబాయి హోల్కర్ మహిళా సాధికారత, సామాజిక సమరసత కోసం కృషి చేసిన మహనీయురాలని పేర్కొన్నారు. కాశీ, అయోధ్య, సోమనాథ్ వంటి అనేక పుణ్యక్షేత్రాల పునరుద్ధరణలో ఆమె విశేష సేవలు అందించారని తెలిపారు. వ్యక్తిగత కష్టాలను అధిగమించి సమానత్వం, శాంతి, సామరస్యాలకు ప్రాధాన్యతనిస్తూ ఆదర్శవంతమైన పాలన అందించారని కొనియాడారు.జిల్లా కార్యదర్శి జంగం ప్రశాంత్ మాట్లాడుతూ, రైతులు, చేనేత కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల ఆదరణ పొందిన నాయకురాలిగా అహల్యాబాయి హోల్కర్ నిలిచారని, హిందూ ఐక్యతకు కృషి చేశారని అన్నారు.మహిళా కో-కన్వీనర్ వజీర్ సుష్మ మాట్లాడుతూ, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో తల్లుల పాత్ర కీలకమని, పిల్లలకు మంచి విలువలు నేర్పించాల్సిన బాధ్యత ప్రతి కుటుంబంపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు అమృత రాజేందర్, విభాగ్ సహ సంయోజక్ బాలరాజ్ గౌడ్, జిల్లా కార్యదర్శి జంగం ప్రశాంత్, మహిళా కో కన్వీనర్ వజీర్ సుష్మ, కృష్ణమూర్తి, సంగి రాజేందర్, వజీర్ మారుతీరావు తదితరులు పాల్గొన్నారు.



## గోషామహల్ బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి మే 31:**

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, పార్టీ కమిటీలకు సంబంధించి గోషామహల్ బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. గోషామాహల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆర్.వి. మహేందర్ కుమార్, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఇన్చార్జిగా నియమించబడ్డటువంటి నాగేందర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గం లోని ఏడు డివిజన్ల నాయకులు ఉద్యమకారులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నేతలు శంకర్ లాల్ యాదవ్, ఏ వాసుదేవరావు, రమేష్ గుప్తా, నవీన్ వర్మ, సురేష్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, బిజిని శ్రీనివాస్, మీసాల క్రాంతి, కొల్లి ప్రదీప్ రాజ్, విష్ణువర్ధన్, శాంతి దేవి, సునీల్ సింగ్, ఎండి సలీం, హుస్సేన్, యాసీన్, శ్రీనివాస్ యాదవ్, ఎర్ర రవి, శ్రీశైలం, సల్మాన్, గణేష్, మహేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ఏదల పెన్నిధి బండి సదానందం యాదవ్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని హైదరాబాద్ నాగపూర్ జాతీయ రహదారి సబ్వే కేంద్రంగా ఆదివారం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి, కళావతమ్మ పేరుతో చలివేంద్రం ఏర్పాటు చేసి రెండు మాసాలుగా మజ్జిగ, త్రాగునీరు పంపిణీ చేస్తున్నారు. ఆదివారం నాడు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరై అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ స్వర్గీయ కాక గడ్డం వెంకటస్వామి కళావతమ్మ దంపతుల సేవా స్ఫూర్తితో ప్రజల అవసరాల మేరకు సేవ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల మధ్య ఉండి ప్రజల అవసరాలకు తోడ్పడటం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని అన్నారు. ఏప్రిల్ నెలలో ప్రారంభించిన సేవా కార్యక్రమాలు జూన్ నెలాఖరు వరకు కొనసాగిస్తానని అన్నారు. పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం అని, ప్రజల ఆశీర్వాదంతో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతానని అన్నారు. మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, జిల్లా జెనరల్ సెక్రటరీ దుర్గం ప్రభాకర్, రాచర్ల గణేష్, రాయబారం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూన్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.




## కామారెడ్డిలో వ్యక్తి దారుణ హత్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**






ఇంట్లోనుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల ం, గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బండారి రాజిరెడ్డి(55) ఈ నెల 29 న ఇంట్లో నుంచి బయటకు వెళ్లి రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన వాళ్లకు ఫోన్ చేసి అడిగినా, బంధువుల వద్ద ఆరా తీసినప్పటికి రాజిరెడ్డి ఆచూకీ లభించలేదు. దాంతో శనివారం రాజిరెడ్డి కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రాజిరెడ్డికి గ్రామానికి చెందిన ఓ కుటుంబంతో భూ తగాదాలు కొనసాగుతున్నట్టుగా పోలీసుల దర్యాప్తులో తేలింది. అదే సమయంలో శనివారం సాయంత్రం గ్రామ శివారులోని ఓ ఫంక్షన్ హాలు సమీపంలోని వ్యవసాయానికి బావిలో రాజిరెడ్డిని హత్య చేసి పూడ్చిపెట్టినట్టు పోలీసులు గుర్తించారు. రాజిరెడ్డి హత్యతో గ్రామంలో ఉద్రిక్త పరిస్తితులు నెలకొన్నాయి. డీఎస్పీ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు మధ్య బావిలో నుంచి శనివారం అర్ధరాత్రి రాజిరెడ్డి మృతదేహాన్ని పోలీసులు బయటకు తీశారు. భూ తగాదాల నేపథ్యంలోనే రాజిరెడ్డి హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. విచారణ కొనసాగితుందని, త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని డిఎస్పీ తెలిపారు. కాగా హత్యకు పాల్పడిన నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్టు సమాచారం.

## భద్రత, బరోసా, సంక్షేమంలో సింగరేణి సరికొత్త అధ్యాయం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి కార్మిక కుటుంబాలకు రక్షణ కవచంగా కోటి రూపాయల ప్రమాద భీమా నిలుస్తుందని ఈ పథకం 45 కుటుంబాలకు వెలుగు ఇచ్చిందని సింగరేణి భవన్ అధికారులు ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో కార్మిక కుటుంబాలకు లభిస్తున్న భద్రత బరోసా దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పాక్షిక, శాశ్వత వైకల్యానికి కూడా కోటి భీమా, సహజ మరణానికి కూడా రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు భీమా అమలు చేయడం సింగరేణి చరిత్రలోనే అతిపెద్ద సంక్షేమ చర్యగా నిలుస్తోందని సింగరేణిలో ఇప్పటికే సుమారు 41 కోట్ల రూపాయల భీమా సొమ్ము చెల్లింపు జరిగిందని అన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకం ద్వారా కొలువు పొందిన నాగుల రాజయ్య కుమారుడు సంతోష్ ఉద్యోగంలో చేరిన 18నెలలు గడవకుండానే రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో దిక్కుతోచని స్థితిలో ఉన్న రాజయ్య కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో సింగరేణిలో ప్రారంభించిన రూ.కోటి ప్రమాద భీమా పథకం భద్రత కల్పించిందని. మరో కార్మికుడు రంజిత్ కుమార్ ప్రమాదవశాత్తు మృతిచెందినట్లు భార్య లత, తల్లి, నెల రోజుల కుమారుడు ఉన్నట్లు సింగరేణితో ఒప్పందం ఉన్న బ్యాంక్ జీతం ఖాతా ఉండటంతో రంజిత్ కుటుంబానికి కోటి రూపాయలు రావడం జరిగిందని అన్నారు. ఈ చెక్కులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు స్వయంగా బాధిత కుటుంబాలకు అందజేశారని తెలిపారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ చొరవతో సింగరేణిలో ప్రవేశపెట్టిన ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా 40 పైగా కుటుంబాలకు ఆర్థిక భరోసాను పొందాయని అన్నారు. 2024లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుల చేతుల మీదుగా ప్రారంభమైన ఈ పథకం ఇప్పుడు దేశవ్యాప్తంగా భీమా రంగంలో ఒక విప్లవాత్మక చర్యగా మారిందని అన్నారు. బొగ్గు కంపెనీలతో పాటు, ఇతర సంస్థలు కూడా ఈ ప్రమాద భీమా పథకాన్ని అమలు చేయడానికి సింగరేణి సంస్థ స్ఫూర్తిగా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో సింగరేణి సంస్థ తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల సింగరేణి ఉద్యోగులు తమ జీతం ఖాతాలు కలిగి ఉన్న పలు బ్యాంకుల వారు ఈ ప్రమాద భీమా పథకాన్ని అమలు జరుపుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు వ్యక్తిగతంగా పలు ప్రమాద బీమా పథకాలలో సభ్యులుగా ఉన్నప్పటికీ ఆ పథకాల కింద నిబంధనల ప్రకారం ఎంతో కొంత సొమ్మును ఇన్సూరెన్స్ కింద చెల్లిస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సింగరేణిలో పలు బ్యాంకులు అమలు జరుపుతున్న ప్రమాద భీమా పథకానికి ఎవరు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా ఒప్పందం జరిగింది. దీనిపై కార్మికులు, కార్మిక సంఘాలు తమ హర్షం వ్యక్తం చేశారన ప్రమాద బీమా పథకాన్ని వ్యక్తి మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు 1 కోటి రూపాయల నుండి 1.25 కోట్ల రూపాయల వరకు అందజేయడంతో వారికి ఆర్థికంగా ఎంతో ఊరట లభిస్తుందని అన్నారు. సింగరేణిలో పనిచేసిన కాలంలోనే కాకుండా వారు 61 సంవత్సరాల తర్వాత పదవీ విరమణ పొందిన అనంతరం కూడా ఈ ఉచిత ప్రమాద బీమాను కొనసాగించేలా చూడాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యాజమాన్యంతో సంప్రదింపులు జరుపుతున్నారని అన్నారు. చాలా బ్యాంకులు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ పింఛన్ను బ్యాంక్ తమ బ్యాంక్ ద్వారా పొందిన పక్షంలో రూ.30 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉచిత బీమా వర్తింపజేయడానికి అంగీకరించాయి.



## కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి - యాదగిరి సత్తయ్య..

**ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయండి...**



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ కోసం బి.ఎం.ఎస్ అనుబంధ సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘ్ నిరంతరం పోరాడుతుందని, బారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ అఖిల భారతీయ ఖదన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు మంద రమాకాంత్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు తెలిపారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ బాడీ సమావేశం ఆదివారం జిల్లాలోని నస్పూర్ ప్రెస్ క్లబ్ వేదికగా నిర్వహించారు. ఈ సమావేశం పర్యవేక్షకులుగా ఏ.బి.కే.ఎం.ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు మంద రమాకాంత్, ముఖ్య అతిథులుగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమాకాంత్, సత్తయ్య లు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 7వ తేదీన భూపాలపల్లిలో తలపెట్టిన 29వ ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కోల్ ఇండియా తరహాలో సింగరేణి కార్మికులకు అలవెన్స్ ల పై ఆదాయపు పన్ను రీయింబర్స్మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బొగ్గు గని కార్మికుల 12వ వేజ్ బోర్డు అమలుకు బీ.ఎం.ఎస్ ప్రత్యేక కృషి చేస్తోందని, జూలై 1వ తేదీ నుంచి కొత్త వేజ్ బోర్డు అమల్లోకి రానున్న నేపథ్యంలో కోల్ ఇండియా యాజమాన్యం వెంటనే జేజిసిసిఐ కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించేందుకు మహాసభల్లో కార్యాచరణ రూపొందిస్తామని, కొత్త బొగ్గు గనుల ప్రారంభానికి ప్రణాళిక సిద్ధం చేస్తామని అన్నారు. గతంలో అమలులో ఉన్న కార్పొరేట్ మెడికల్ బోర్డును యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. బిఎంఎస్ యూనియన్ 2026–28 కాలానికి శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల నూతన కమిటీ ఎంపిక సభ్యుల సమక్షంలో ప్రకటించారు. మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడిగా గుర్రం ప్రదీప్ కుమార్, కార్యదర్శిగా చెట్టి వీరన్న, కోశాధికారిగా కిషన్ ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, కేంద్ర ఉపాధ్యక్షులు కారంపూడి శ్రీనివాసరాజు, నాయకులు ఐలవేణి శ్రీనివాస్, మంద రజినీకాంత్, కాశెట్టి నాగేశ్వరరావు, సీహెచ్ శ్రీనివాస్, మంద కిషోర్, జి అనిల్ కుమార్, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటేశ్వర నగర్ లో టిఆర్ఎస్ పార్టీ జెండా గద్దె కోసం భూమి పూజ:టిఆర్ఎస్ పార్టీ నాయకురాలు హాలిమా.

**ఖైరతాబాద్,మే 31నీలగిరి వార్త**



రాజకీయంగా ప్రతి ఒక్కరు ఎదిగేందుకు టిఆర్ఎస్ పార్టీలో చేరి కవితక్క నాయకత్వంలో పనిచేసేందుకు సంసిద్ధం కావాలని టిఆర్ఎస్ పార్టీ నాయకురాలు హాలిమా తెలిపారు.ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గంలో బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 2 జీవీకే మహల్ ఎదురుగా వెంకటేశ్వర నగర్ లో టిఆర్ఎస్ పార్టీ జెండా గద్దె కోసం భూమి పూజ జరిగిందని టిఆర్ఎస్ పార్టీ హలీమా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..జూన్ 4వ తేదీన టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కోసం కార్యకర్తలు,నాయకులు ప్రతి ఒక్కరు విచ్చేసి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో తేజ చౌదరి ప్రోగ్రాం ఇంచార్జ్ మీనా చోహన్ , లక్ష్మీనారాయణమ్మ ,స్వాతి,పావని,లావణ్య,ఇంకా టిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్టాలిన్ నగర్ లో నాలా పనులు త్వరగా పూర్తి చేయాలి అదనంగా 160 మీటర్ల నాలా పనులు చేపట్టాలి :

## యంసిపిఐ(యు) నాయకుల డిమాండ్

**నేటి నీలగిరి వార్తమే 31 శేరి లింగంపల్లి ప్రతినిధి(అశోక్)**

మియాపూర్ సర్కిల్ 48 పరిధిలోని స్టాలిన్ నగర్ లో నిర్మిస్తున్న నాలా పనులు త్వరగా పూర్తిచేయాలని, ఇప్పుడు నిర్మిస్తున్న దానికంటే ఆధారంగా 160 మీటర్ల నాలా పనులు చేయాలని యంసిపిఐ(యు) నాయకులు సిఎంసి మియాపూర్ సర్కిల్ 48 అధికారులకు డిమాండ్ చేశారు. స్టాలిన్ నగర్ లో జరుగుతున్న నాల నిర్మాణ పనులను యంసిపిఐ(యు) సందర్శించారు. స్టాలిన్ నగర్ కు ఆనుకొని ఉన్న దొంగల గుట్ట ఎగువ ప్రాంతం నుండి వర్షం నుంచి వచ్చే వరద నీటితో స్టాలిన్ నగర్ వాసులు ప్రతిసారి అనేక ఇబ్బందులు పడుతున్నారని గత 8 సంవత్సరాలుగా జిహెచ్ఎంసి అధికారులకు అనేకసార్లు విన్నపాలు చేసిన ఫలితంగా నాలా పనులు జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్టాలిన్ నగర్ వరదనీటి నాలా పనులు ప్రజలకు ఇబ్బంది కలగకముందే రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అలాగే స్టాలిన్ నగర్ కు ఆనుకొని ఉన్న అదనంగా 160 మీటర్ల నాల పనులు కూడా వీటితో పాటు పూర్తి చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. నాలో పనులను సందర్శించిన వారిలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, నాయకులు ఈ భాగ్యమ్మ, ఎన్ నాగభూషణం, డి శ్రీనివాసులు, శంకర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షిణ చేసిన తుమ్మలపల్లి రమేష్

## అనంతరం అరుణాచలేశ్వరుని దర్శనం

**జగ్గంపేట నీలగిరి వార్తతమిళనాడు మే 31:**

తమిళనాడులోని పవిత్ర క్షేత్రం అరుణాచలేశ్వర ఆలయం వద్ద జరిగే గిరి ప్రదక్షిణలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన తెల్లవారుజామునే గిరి ప్రదక్షిణను ప్రారంభించి, సుమారు 14 కిలోమీటర్ల మేర ఉన్న పవిత్ర గిరి మార్గాన్ని నడిచారు. ప్రదక్షిణలో భాగంగా వివిధ దేవాలయాలను సందర్శిస్తూ, ప్రతి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రదక్షిణ అనంతరం శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అరుణాచల గిరి ప్రదక్షిణ చేయడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని, ప్రతి భక్తుడు జీవితంలో కనీసం ఒక్కసారైనా ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించాలని సూచించారు. అలాగే, తనతో పాటు వచ్చిన జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూరంపాలెం బాలు, పాలెం బాబీ, గోకేడ పండు, స్వామి, తదితరులు పాల్గొన్నారు .



# లక్ష్మాపురంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

**నీలగిరి వార్త,మే 31: రామన్నపేట,ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు 1998-99 ఏడవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్,ఆంజనేయులు లను ఘనంగా సన్మారించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కాటమరాజు, బత్తిని ఆంజనేయులు, ముక్కాముల స్వామి యాదవ్,బొడిగె ఆంజనేయులు,చెరుకు మురళి,జె.కుమార్, వరలక్ష్మి,శోభ,లక్ష్మి,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.






# ఆందోల్ గ్రామం పెద్దాపురం మండలం అలా దుర్గాశీ మృతి

**నీలగిరి వార్త**

సంగారెడ్డి జిల్లా పెద్దాపురం పెద్దాపురం గ్రామాని చెందిన 20 సంవత్సరాల అమ్మాయిని వాళఅన్న హాస్టళ్లకు దించేందుకు బైక్ పై వెళుతుంటే వెనకనుంచి గుర్తుతెలియ లారి తలపైనుచి ఏకి అమ్మాయి అక్కడే మృతి చెందింది అకస్మాత్ మరణం గ్రామంలో అందరినీ కలచివేసింది ఉదయం 11:30 ప్రాంతంలో జరిగింది కుటుంబంలోనీ మరణం విషాదం అలుముకుంది



# ప్రజాస్వామ్యానికి పాత్రికేయులే వెన్నెముక

## -- నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే, 31నీలగిరి వార్త**

జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ ఒఖఔజీ (×జీఖ) నూతన కార్యవర్గ పరిచయ, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విరూపాక్షి గార్డెన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్‌తో పాటు కార్యవర్గ సభ్యులను అభినందించి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయులు వారధిగా నిలుస్తున్నారని కొనియాడారు. వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే మీడియా వ్యవస్థ ప్రజాస్వామ్యానికి బలమైన స్తంభమని చెప్పారు.నూతన కార్యవర్గం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దుమాల రాజ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు టీవీ సూర్యం, మహేష్, కౌన్సిలర్లు అరవ లక్ష్మీరాజు, దయాల చంద్రకళ-శంకర్, హరీష్, స్వప్న-గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా లక్ష్మాపురంలో డోలారోహణ మహోత్సవం

## చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి రామన్నపేట, మే 31:**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల నవీన్ కుమార్--జ్యోతి దంపతుల కుమారుడి డోలారోహణ మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి,రామన్న పేట సర్పంచ్ గరిక సత్యనారాయణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, టౌన్ అధ్యక్షుడు జమీరొద్దీన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి,నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాటి రవీందర్ రెడ్డి,నార్కెట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, సీనియర్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, గడుసు శశిధర్ రెడ్డి, నేతకాని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, లక్ష్మాపురం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కోమటిరెడ్డి బ్రదర్స్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై బత్తుల నవీన్ కుమార్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.





# పిచ్చి కుక్క దాడిలో మూడేళ్ల బాలుడు గాయాలు

## కొత్తకోట ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల లేమిపై కుటుంబ సభ్యుల ఆవేదన

**నీలగిరి వార్త మే 31 వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ 15వ వార్డుకు చెందిన ఎండీ అఖిల్ ఖాన్ మూడేళ్ల కుమారుడు ఆదివారం ఉదయం ఇంటి ముందు ఆడుకుంటుండగా పిచ్చి కుక్క దాడి చేసింది. ఈ ఘటనలో బాలుడి చెంప, పెదవులపై తీవ్ర గాయాలై రక్తస్రావం జరిగింది.బాలుడిని కుటుంబ సభ్యులు వెంటనే కొత్తకోట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, ఉదయం 11 గంటల వరకు వైద్యులు అరాంగ్రెస్ నాయకుడు మేస్త్రి శ్రీనుతో మాట్లాడినట్లు చెప్పారు.అయితే ఆదివారం కావడంతో వైద్యులు రాలేదని సమాధానం ఇచ్చారని, అత్యవసర పరిస్థితుల్లో పేద ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించినా సరైన స్పందన రాలేదని ఆయన వాపోయారు.

**ఆస్పత్రిలో సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి**

కొత్తకోట ప్రభుత్వ ఆస్పత్రిలో తగిన వైద్య సిబ్బంది, మందులు, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం జిల్లా కలెక్టర్‌ను కోరింది. అలాగే మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని, వాటి నియం త్రణకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బాలుడి తండ్రి ఎండీ అఖిల్ ఖాన్ కోరారు.

